దయ్యం పేరుతో
సృష్టించే
ఆ అలజడికి
కారకులెవరు?

# భూత్ బంగళా

మురికిపూడి
ప్రకాశరావు
కథ

అమావాస్య... అర్ధరాత్రి పన్నెండు గంటలకు రెండు నిమిషాలు తక్కువ, చంద్రుడులేని ఆకాశం నల్లని జుట్టు విరబోసుకున్న కామినీ పిశాచంలా వుంది. అక్కడక్కడా మినుక్కుమనే చుక్కలు మోహినీ పిశాచం తల్లో పువ్వుల్లా వున్నాయి. 'గాలి' ఉత్తరం వేపునుండి ఉధృతంగా వీస్తోంది. ఆ గాలితో బాటు అటువైపున్న స్మశానంలో కాలుతున్న శవాల వాసన — అలలు అలుగా తేలుతూ వస్తోంది.

ఉండి ఉండీ వికృతంగా నక్కల అరుపులు — గుడ్లగూబల కూతలు వినిపిస్తున్నాయి.

ఎక్కడా ఒక్క లైటు లేదు.

ఒక్క ఆ బంగళాలో తప్ప...

అదీ ట్యూబులైటు కాదు. జీరో వోల్టు బల్బు...

రెండువేల చదరపు గజాల విస్తీర్ణంలో యాభై సంవత్సరాల క్రితం జమిందార్ మన్మధరావుగారి హయాంలో కట్టబడ్డ ఆ బంగళాకు ఇప్పుడు —

"భూత్ బంగళా" అని పేరు.

ఆ బంగళా చుట్టూ రకరకాల చెట్లు — ఆ చెట్లచుట్టూ చీకటి దట్టంగా ఉత్తరపుగాలికి జడలదెయ్యాల్లా ఊగుతున్నాయి చెట్లు.

"స్సస్యియ్ య్ . కిర్ ర్ ర్ ర్"

ఒక వింతశబ్దంవస్తూంది అవి ఊగుతుంటే —

ఆ బంగళా క్రింది అంతస్తులో ఓ గది. ఆ గదిలో ఒక పురాతన కాలంనాటి మంచం. ఆ చందనపు మంచంమీద కుందనపు బొమ్మలా నిద్రపోతూ శైలజ...



పాలూ — పసుపు— కుంకుమ కలిసిన రంగూ — తుమ్మెద రెక్కల్లా నొక్కుల జుత్తూ... ఒక ఎర్రని ఆపిల్ పండుని సరిగ్గా మధ్యకు కోసి — రెండువైపులా సమానంగా అమర్చినట్లున్న బుగ్గలూ — చిన్న ఒంపుతో సన్నగా కనబడే ముక్కూ — విల్లులాంటి పై పెదవీ — నెలవంకలాంటి క్రింది పెదవీ — శంఖంలాంటి మెడా — రెండు మెర్క్యూరీ

బల్బుల్లా ఆ మసక కాంతిలో వెలుతురును పరావర్తనం చేసే పాలిండ్లూ —

హఠాత్తుగా సన్నబడ్డ నడుమూ — విశాలంగా పరచుకున్న జఘనభాగం — అరటి బోదెల్లాంటి తొడలూ... అపూర్వమైన అందాలతో — అపర రతీదేవిలా — సరిగ్గా ఇంకో రెండు నిమిషాలకు పద్దెనిమిది వసంతాలు నిండే పరిపూర్ణమైన యౌవనవతి — ఆ శైలజ ఆదమరచి నిద్రపోతోంది.

అదే క్షణంలో ఆ గదికి ఉత్తరంవేపు ఉన్న కిటికీ బోల్టు 'గాలి'కి ఊడిపోయింది.

'ఉత్తరపు గాలి' 'సుడిగాలి'లా మారి విసురుగా ఆ అందాల రాశిమీద ముసురుకుంది. ఆ 'గాలి'కి ఆమె కట్టుకున్న నైటీ తొడలపైకి జరిగింది. అర్ధరాత్రి పన్నెండు గంటలకి ఇక ఒక్క నిమిషమే తక్కువగా వుంది. ఉలిక్కిపడి కళ్లు తెరిచింది శైలజ.

అలారం టైంపీస్‌కేసి చూసింది. అయిదు గంటలు. తెల్లారిపోతూంది. కాసేపలాగే పడుకుని ఆలోచించిందామె. ఒళ్లంతా అదోలా... ఏదోలా ఉంది... బరువుగా ఉన్నట్టు.. తేలిగ్గా ఉన్నట్టు కూడా... తలంతా దిమ్ముగా — ఒళ్లంతా వెప్పులుగా కూడా వుంది.

"రాత్రి జరిగిందేమిటి? కలా? నిజమా ??"

తల్చుకుంటేనే భయమేసింది శైలజకి. తల పగిలిపోతోంది. కాఫీ తాగాలి. మంచం దిగింది శైలజ. పొత్తికడుపులో కలుక్కుమంది! గుండె ఝల్లుమంది శైలజకి.

◇ ◆ ◇

"ఏంటే అలా వున్నావ్? రాత్రి సరిగ్గా నిద్రపట్టలేదా?" అడిగింది అన్నపూర్ణమ్మ పరాకుగా కాఫీ తాగుతోన్న శైలజని.

"ఏదో పీడకలొచ్చిందమ్మా. భయంగా వుంది" చెప్పింది శైలజ.

"ఇవాళ నీ పుట్టిన్రోజే ఈ రోజలాంటి భయాలేవీ పెట్టుకోకు. అయినా కొన్ని చెడ్డ కలలొస్తే మంచే జరుగుతుందిట ఇంతకీ ఏంటా కల"

సిగ్గుపడ్తూనే క్లుప్తంగా చెప్పేసింది శైలజ.

చెప్తోన్న శైలజకే కాదు — వింటోన్న అన్నపూర్ణమ్మకుకూడా ఒళ్లంతా చిరుచెమట్లు పట్టాయి. ఒంట్లోని అణువణువులో వణుకు పుట్టింది.

"ఇందుకేనా ఈ బంగళాని ఊళ్లో వాళ్లంతా భూత్ బంగళా అంటారు?"

ఈ మాట లోపలే అనుకుంది అన్నపూర్ణమ్మ. బైటికి మాత్రం "దాందేముందిలేవే — ఈ వయసులో ఇలాంటి కలలు మామూలే — పద — ఈ రోజు నీకు నేనే స్నానం చేయించి కొత్త బట్టలు కడతాను — భయపడమాక" అంది.

◇ ◆ ◇

పరంధామయ్యగారికి కాఫీఇస్తూ చెప్పింది అన్నపూర్ణమ్మ.

"చూడండి... ఇది భూత్ బంగళా అని ఊరంతా చెప్తున్నా మొండిగా కొన్నారు. మనమేమన్నా పిల్లాపీచూ లేనివాళ్లమా — కుందనపు బొమ్మలాంటి బిడ్డను తెచ్చి ఈ దెయ్యాల కొంపలో పడేశారు. ఎందుకైనా మంచిది — ఎవరైనా భూతవైద్యుణ్ణి పిలిచి ఇంటికి రక్ష కట్టిద్దామండీ"

"పూర్ణా! నా విషయం తెల్సుకదా! నేను పరమ నాస్తికుణ్ణి. దేవుడూ దెయ్యం అనేవి

మానసిక బలహీనులో, స్వార్థపరులో సృష్టించిన కల్పనలు. అంతెందుకు? మనం గృహప్రవేశం చేసి ఇరవైనాలుగ్గంటలు దాటిపోయిందికదా — ఆ జమీందారు దయ్యం మనల్ని చంపేసిందా'' తేలిగ్గా తీసేశాడు ఆయన.

''అదికాదండి....'' ఏదో చెప్పబోతూ కూరగాయలు తీసుకుని వస్తోన్న 'భీమూ'ని చూసి ఆగిపోయిందామె.

''రారా భీమూ'' ఆప్యాయంగా పిల్చాడు పరంధామయ్య. ''ఇదిగో వీడున్నాడు కాబట్టే మనకిక్కడ మగపిల్లలు లేనిలోటు తెలియకుండా పోయింది. పాలూ కూరలూ — ఇంటిపనులూ ఇవన్నీ వాడు చూసుకోబట్టే మనకిది కొత్తచోటైనా ఏ ఇబ్బంది అనిపించట్లేదు''

''నాదేముంది బాబూ — నేనెప్పట్నుంచో కనిపెట్టుకుని వుంటున్న మా జమిందారుగారి బంగళా ఇదిఫ మీరు కొనుక్కునికూడా దొడ్డమనసుతో ఈడ చోటుంచారు నాకు. ఆ గేదెలకు పాలు తీయడం — మీకు పొయ్యడం — ఆ ఔట్‌హౌస్‌లో తొంగోడం — నా బతుక్కది సాల్దేటి?'' దండం పెడ్తూ చెప్పాడు వాడు.

''సర్లే... సర్లే... పో'' ప్రేమగా చెప్పాడు పరంధామయ్య.

◇ ◆ ◇

పగలంతా ఒక్క క్షణంలా గడిచిపోయింది శైలజకు. చీకటిపడుతుంటే మాత్రం భయం మొదలైంది. నిజంగా దెయ్యాలున్నాయా?

రాత్రి తనుచూసింది జమీందారుగారి దయ్యాన్నా? అమ్మో!

ఆ విషయం ఆలోచించడానికే భయమేస్తోందామెకి — వద్దు! ఈ విషయం కాకుండా — వేరే విషయం గురించి ఆలోచించాలి! ఏమాలోచించాలి? తనకాబోయే భర్త గురించి ఆలోచిస్తే?

ఎలా వుండాలతడు? బలంగా దృఢంగా — 'మ్యాన్లీ'గా రాత్రి వచ్చిన జమీందార్లా — ఛీఛీ — ఏమిటే పాడు మనసు? లేచి

## దానం

''అదేంటోయ్ విశ్వనాథం... ఆయన గొప్ప దానకర్ణుడా? ఏంటి. రోజూ ఆ బిచ్చగాడికి పది రూపాయల నోటు దానంచేసి వెళతాడు?'' అడిగాడు అప్పారావు.

''అదేంకాదు... ఆ బిచ్చగాడే ఆ మహానుభావుడికి పదివేలు ఫైనాన్స్ ఇచ్చాడు. డైలీ కలెక్షన్ క్రింద పదిరూపాయల చొప్పున వేసి పోతున్నాడంతే'' చెప్పాడు విశ్వనాథం.

— ధనశ్రీ (పీపల్ పహాడ్)



అమ్మదగ్గరకెళ్లింది

"అమ్మా—"

గుమ్మంలో నిల్చున్న కూతురుకేసి చూసింది అన్నపూర్ణమ్మ.

సాయంకాలం సూర్యుడు ఆమె వెనుక నుండి కాంతిరేఖలను ప్రసరిస్తున్నాడు.

బాక్ లైట్‌లో శైలజ.

నిన్నటికంటె ఇవ్వాళేదో కొత్త అందం ఉన్నట్లుగా అనిపించింది అన్నపూర్ణమ్మకు — ఆ శైలజలో —

ఈ రోజే బంగారానికి మెరుగుపెట్టినట్లు — ఈ రోజే వజ్రానికి సానపట్టినట్టు. మొగ్గ పరిపూర్ణ కుసుమంగా వికసించి మకరందాన్ని ఆరోజే మధుపానికి అర్పించినట్లు — మొహం కాస్త ఉబ్బి — రొమ్ములు 'కొంచెం' ఎత్తుగాపెరిగినట్టు...కనిపించింది.

అన్నపూర్ణమ్మకు — "నా బిడ్డ బంగారు బొమ్మ" అనుకుంది అన్నపూర్ణమ్మ.

"అమ్మా —" మళ్లీ పిల్చింది శైలజ.

"ఏంటమ్మా..."

"నేనీరోజు నీదగ్గరేపడుకుంటానమ్మా"

"అలాగేలేవే" చెప్పిందామె.

◇ ◆ ◇

"ఇదిగో ఈ ఆంజనేయస్వామి ఫోటో తలక్రింద పెట్టుకుని పడుకో" చిన్నగా చెప్పింది అన్నపూర్ణమ్మ.

"ఏం? బైట వుంటే ఆ ఫోటోనికూడా దయ్యాలెత్తుకుపోతాయా?" నవ్వుతూ అన్నాడు పరంధామయ్య.

భీమూ మూడు గ్లాసుల్లో పాలుతెచ్చి ముగ్గురికీ ఇచ్చాడు.

"చాల్లెండి మీకు లేకపోవచ్చు! నాకూ నా బిడ్డకు మాత్రం దేవుడున్నాడు" చెంపలేసుకుంటూ చెప్పింది అన్నపూర్ణమ్మ.

ఖాళీ గ్లాసులు తీసుకుని భీమూ వెళ్లిపోతూ —

"తలుపు వేసుకోండయ్యగారూ — వేవెళ్తున్నాను" అని చెప్పేడు.

"అలాగే పద" లేచాడు పరంధామయ్య.

◇ ◆ ◇

అర్ధరాత్రి పన్నెండయింది. 'ఉత్తరపు గాలి' ఉధృతంగా వీస్తోంది.

ఆ 'గాలి'కి ఆ గది ఉత్తరంవేపు కిటికీ తెర్చుకుంది.

శైలజమీద విసురుగా ముసురుకుంది ఆ 'గాలి'.

◇ ◆ ◇

ఉలిక్కిపడి లేచింది శైలజ. తెల్లారిపోయింది. తను అమ్మపక్కనే వుంది. మరిరాత్రి జరిగిందేమిటి? కలా? కాదు!

అమ్మని లేపింది. ఏడుస్తూనే జరిగిందంతా చెప్పింది.

◇ ◆ ◇

"మీరలా ఏడవడంకాదు. ధైర్యంగా ఏం జరిగిందో చెప్పండి" అన్నాడు అశోక్ శైలజతో.

అశోక్ ఆ ప్రక్క వూరి పోలీస్ స్టేషన్‌లో ఎస్సయ్! అన్నపూర్ణమ్మకు దూరపు బంధువు.

ఆ పోలీస్ స్టేషన్‌లో అశోక్‌కెదురుగా శైలజ — ఆమెకటూ ఇటూ అన్నపూర్ణమ్మ — పరంధామయ్యలు కూర్చుని వున్నారు.

శైలజ ఏడుస్తూంది.

"ఇలాగైతే నేనే కాదు! ఎవరూ ఏమీ చెయ్యలేరు... ఆ తర్వాత మీ ఇష్టం" అన్నాడు.

ఆమె చెప్పడం ప్రారంభించింది. గుర్తు కు తెచ్చుకుంటూ.

◇ ◆ ◇

అమావాస్య అర్ధరాత్రి పన్నెండు గంటల కు ఇంకా ఒకే ఒక్క నిమిషముంది.

'చలిగాలి' రివ్వున ఒంటికి తగలడంతో ఆమెకు మెలకువ వచ్చింది. తనమీద ఏదో బరువు — అస్పష్టమైన ఆకారం' అరవబో యింది.

"వ్ంవ్ం వ్ం వ్ం మ్మా..."

నోట్లోంచి శబ్దం ముద్దగా వస్తోంది. అస్పష్టంగా వస్తోంది!

"యె్... య్... య్... యె...వ్...వ.. రూ"

మాటకూడా రావట్లేదు! తోసేయబో యింది. చేతులు పైకి లేవలేదు!

చాలా బరువుగా వున్నాయి. చేతులూ కాళ్లూ — ఒళ్లంతా!

వరనరాన్నీ ఏదో అదృశ్యహస్తం పట్టేసిన ట్టుగా ప్రతి అవయవాన్నీఏదో అదృశ్య శక్తి కట్టేసినట్టుగా.

అసలు శరీరంలో ఏ భాగమూ తన అధీనంలో లేదు. ఒక్క మనసు తప్ప —


ఆ ఆకారం పురుషుడని తెలుస్తోంది 'స్పర్శ'వల్ల.

అతని మొఖంమీద ఏదో సన్నని పొర — కళ్లు మాత్రం ఎర్రగా చింతనిప్పుల్లా — పెదాలుమాత్రం కొంచెమే కనిపిస్తున్నాయి.

తనని పూర్తినగ్నంగా చేసి — స్వంత భార్యలా — తాపీగా — తీరిగ్గా — నెమ్మదిగా... ప్రేమగా — ప్రతి అవయవా న్నీ — సుతారంగా ... సున్నితంగా... కరకుగా... మొరటుగా... స్పృశిస్తూ... మర్ది స్తూ... చుంబిస్తూ — తననో బొమ్మలా — అతనిష్టం వచ్చినంతసేపు తన తనువులోని అణువణువునూ శృతిచేసి లయనేర్పి హఠాత్తు గా ఆక్రమించుకున్నాడు.

"అవ్ంవ్ంవ్ంమ్మా..." తన కేక — కాసేపు విరామం — మళ్లీ కదలిక ప్రారంభం — పెనుగాలి తాకినట్టూ — క్షీరసాగరాన్ని

## పాముని కరిస్తే...?



పశ్చిమ బెంగాల్‌కు చెందిన 'బిష్‌సురా'లోని వ్యవసాయ పరిశోధక కేంద్రంలో పనిచేస్తున్న బాబూలాల్ ముర్మూను ఐదడుగుల పొడవు వుండే కోడె త్రాచు కరిచింది. వెంటనే అతడు దాన్ని పట్టుకుని కసిగా కొరికి గాయాలు చేసి మెడలో వేసుకుని రిక్షాలో కూర్చుని 'ఇమాంబరా' ఆసుపత్రికి తీసుకుని వెళ్లాడు. తమాషా ఏమిటో తెల్సా? అతను బ్రతికాడు. పాము చచ్చిపోయింది. పామును కరిస్తే ఆ విషం పాములోపలికి వెళ్తుందనే నమ్మకంతో అతడు చేసిన పనికి ఫలితం దక్కింది! మరి అందరూ బాబూలాల్‌లా చేయాలంటే కష్టమేకదూ — అందుకే హాట్సాఫ్ టూ బాబూలాల్! — జూపిటర్

మంథర పర్వతంతో ఢీకొకినట్టూ —

తనకు స్పృహ వుందో — లేదో — అదో అనిర్వచనీయమైన అవస్థ — తర్వాత తననలా గే ఎత్తుకుని బాత్‌రూంలోకి తీసుకెళ్లి — ఒళ్లంతా కడిగి — మళ్లీ మంచంమీద పడుకోబెట్టి — మళ్లీ —

◇ ◆ ◇

"మరి రాత్రి?" అడిగాడు అశోక్.

"రాత్రి నేను అమ్మదగ్గరే పడుకున్నాను. భీమూ పాలు తెచ్చిచ్చాడు. తాగాను"

"భీమూ అంటే?"

"ఆ ఇంట్లో ఎప్పట్నుంచో వుంటోన్న జమిందారుగారి నౌకరు. మేంకూడా వాడికే తిండీ బట్టా ఇచ్చి ఆ ఔట్‌హౌస్‌లోనే వుంటూ మా ఇంట్లో పనిచెయ్యమన్నాం" చెప్పింది అన్నపూర్ణమ్మ.

"సరే — ఆ తర్వాత?" అడిగాడు అశోక్.

"నేను నిద్రపోయాను. కానీ మధ్యరాత్రిలో మళ్లీ ఆ దయ్యం వచ్చి నన్ను ఎత్తుకుని గదిలోకి తీసుకెళ్లి — మళ్లీ..."

"మీకూ్కడా మెలకువ రాలేదా?" అడిగాడు అన్నపూర్ణమ్మని అశోక్.

"లేదు" చెప్పాడు పరంధామయ్య.

"సరే... నేను చెప్పేది జాగ్రత్తగా వినండి..." చెప్తున్నాడు అశోక్.

◇ ◆ ◇

చెప్పుకుపోతున్నాడు అశోక్. పత్రికా విలేకర్లు రాసుకుంటున్నారు. అతడి ఎడమచేతికి కట్టు కట్టబడి వుంది. పోలీసులు — అంబులెన్స్ సిబ్బందీ — విలేకర్లూ చుట్టు పక్కలనుండి వచ్చిన జనం — వీళ్లందరితో భూత్‌బంగళా నిండిపోయి వుంది. శైలజ — ఆమె తల్లిదండ్రులూ ఓ మూల షాక్ తిన్నట్టుగా నిలబడి వున్నారు.

ఫోటోగ్రాఫర్లు అతడ్నీ — అక్కడున్న నల్లమందు — గంజాయి — హెరాయిన్ — ఎల్లెస్‌డీ — పాకెట్లనూ కిందపడివున్న భీమూశవాన్నీ ఫోటోలుతీసుకుంటున్నారు.

"వీళ్ల బంధువుల కుర్రాడిలా ఈ బంగళాకొచ్చి పగలు ఔట్‌హౌస్‌ను చెక్‌చేశాను. అక్కడే నాకు ఈ మత్తుమందులూ అక్కణ్ణించి ఈ బంగళాలోని అన్ని గదుల్లోకి సొరంగ మార్గాలూ కనిపించాయి. వెంటనే మీకూ హెడ్‌క్వార్టర్స్‌కూ మెసేజ్ పంపించాను' అనాడు అశోక్.

"ఇందులో శైలజగారిమీద ప్రయోగించిన మందేది?" అడిగాడో విలేకరి.

"ఇదిగో ఇది! ఆరు గంటలపాటు మనిషిని నిర్వీర్యంగా నిస్తేజంగా అదోరకమైన ట్రాన్స్‌లో వుంచుతుంది" ఓ రకం మత్తుమందుని చూపిస్తూ చెప్పేడు అశోక్.

"ఇది శైలజకిచ్చి — మత్తు కలిగించే మందు కలిపిన పాలను మాత్రం అన్నపూర్ణమ్మగారికీ పరంధామయ్యగారికీ ఇచ్చేవాడు భీమూ"

"ఇలా ఎందుకు చేశాడు?" అడిగాడో విలేకరి.

"ఈ బంగళా అతనికి మత్తు మందుల్ని స్మగ్లింగ్ చేసే స్థావరం. అక్కడ్నుంచి వీళ్లని పంపాలి. దయ్యంపేరుతో భయపెట్టి! అఫ్‌కోర్స్ — శైలజ అందంకూడా దీనికి కారణమై వుండొచ్చు" సిన్సియర్‌గా చెప్పాడు అశోక్.

"సరే — మీమీద ఎలా ఎటాక్

చేశాడు?"

"రాత్రి శైలజ గదిలో నేను ముసుగుపెట్టుకుని పడుకున్నాను..."

"కీచకుడి కోసం భీముళ్లానా" అడిగాడో విలేకరి.

"నో జోక్స్ ప్లీజ్ —నామీద పడ్డ భీముణ్ని నేను పట్టుకోబోతే అతను తుపాకితో నన్ను కాల్చాడు. ఇదిగో గాయమైంది. ఇక ఆత్మరక్షణకోసం కాల్చక తప్పలేదు"

"ఎనీవే కంగ్రాట్స్! బట్ — శైలజకి మాత్రం అన్యాయం జరిగింది" అన్నారు విలేకరులు.

"అఫ్‌కోర్స్! ఆ అన్యాయాన్ని నేను సరిదిద్దగలను. ఆమెకూ ఆమె తల్లిదండ్రులకూ అభ్యంతరం లేకపోతే"

"ఎలా?"

"ఆమెను పెళ్లిచేసుకుని!" మనస్ఫూర్తిగా చెప్పాడు అశోక్.

శైలజ కళ్లు తుడుచుకుంది. మనుషుల్లోనే భీముళ్లాంటి దెయ్యాలూ, అశోక్‌లాంటి దేముళ్లూ వుంటారన్న పరంధామయ్యగారి నమ్మకం నిజమేనని ఇప్పుడు శైలజకూ అన్నపూర్ణమ్మకుకూడా అనిపించింది. ★

